విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
బుధవారం 19, నవంబ 2025 8 పేజీలు



జనగణనతోపాటే కులగణన చేపట్టాలి

రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి.-చిత్తూరులో సిపిఐ నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు : దళిత గిరిజనులు ముస్లిం క్రిస్టియన్ మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని జనగణన తో పాటే కుల గణన చేపట్టాలని సామాజిక న్యాయం ఆత్మగౌరం కాపాడాలని

2లో

సామాజిక న్యాయం - సమానత్వం - ఆత్మగౌరవం కోసం సిపిఐ పోరాటం

సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా తిరుపతిలో ర్యాలీ నిరసన కార్యక్రమం -భారత రాజ్యాంగం ప్రజాస్వామిక హక్కులు కాపాడటం మనందరి బాధ్యత - పి మురళి

విశాలాంధ్ర-తిరుపతి: దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాపిత ఆందోళనలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపులో భాగంగా తిరుపతిలో గాంధీ విగ్రహం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి. అక్కడ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందిఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టి నప్పటినుండి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని, దేశంలో మతోన్మాద పాలన సాగుతోంది. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ శక్తుల కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారని భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు.నేషనల్ క్రైమ్ రికార్డ్స్ 2023 నివేదిక ప్రకారం, షెడ్యూల్డ్ కులాల (ఎస్సి) వారిపై జరిగిన నేరాలకు 58వేలు కేసులుబీ షెడ్యూల్డ్ తెగల (ఎస్ టి) వారిపై జరిగిన నేరాలకు 13 వేల కేసులు నమోదవ్వగా, మహిళలపై 4.50 లక్షల నేరాలు నమోదవ్వడం జరిగిందని కేసుల్లో ఎక్కకుండా జరిగిన ఘటనలు మరో రెండు మూడు రెట్లు ఎక్కువగా ఉంటాయని , ఈ కేసులు ప్రతి ఏటా పెరగడం ఆందోళ కలిగిస్తున్నాయని ఇటీవల సాక్షాత్తు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమేనన్నారు ఇలాంటి ఘటనలు దేశంలో వేల సంఖ్యలో జరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో మోడీ సర్కార్ పూర్తిగా విఫలమైందని మోడీ పాలనలో ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్ధక మైంది. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయని ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు దౌర్జన్యాలకు తెగబడు తున్నారని గిరిజనుల పొట్టకొట్టేలా అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారని అదా నీ అంబానీలకు అప్పజెప్పేందుకు దేశ సంపదను దోచిపెడుతున్నారని ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయనిఈ పరిస్థితులలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామిక హక్కులను హరించే దుష్ట శక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకు నేందుకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు లౌకిక వ్యవస్థను కాపాడేందుకు మనమంతా పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారుతెలంగాణాలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి అందుకనుగుణంగా ఎస్సి ఎస్టీ బిసి

వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించింది అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా జనగణనలో కులగణన చేపట్టి కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సిపిఐగా డిమాండ్ చేస్తున్నామనిఈ నేపథ్యంలో సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు - సామాజిక న్యాయం - సమానత్వం - ఆత్మ గౌరవం - కోసం, జనగణనలో కులగణన చేపటాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మరిన్ని ప్రజా ఉద్యమాలకు సిద్ధపడుతున్నామని అందుకు ప్రజా సంఘాలు మేధావులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ తిరుపతి నగర కార్యదర్శి జెల్లా విశ్వనాథం. జిల్లా కార్యవర్గ సభ్యులు బండి చలపతి చంద్రశేఖర్ రెడ్డి ఉదయ్ కుమార్. పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఎన్ డి రవి. పద్మనాభరెడ్డి మహేంద్ర మంజుల ప్రవీణ్ బలరాం వెంకటేష్ సురేష్ శివ బాబు నాగభూషణం రామచంద్రయ్య ప్రమీల కిషోర్ పాల్గొన్నారు

యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందాం

జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు: యువత డ్రగ్స్ బారిన పడకుండా సంబంధిత శాఖలన్నీ సమన్వయం తో సమర్థ వంతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తుషార్ డూడి తో కలిసి నార్కోటిక్ కమిటీ సమావేశం, రెవిన్యూ, విద్యాశాఖ, ఆర్టీసీ, సంబంధిత శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కు అవసరమైన యువత ను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాలను నివారించడానికి ముందస్తు పర్యవేక్షణ ఎంత అవసరమన్నారు.. ముఖ్యంగా వివిధ కళాశాలలు ఇతర విద్యా సంస్థలలో గట్టి నిఘా ఉంచాలన్నారు. డ్రగ్స్ వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయని వీటి వినియోగం వల్ల చోటు చేసుకునే అనార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఆర్డీఓలు, డి.ఎస్పి. లు సంయుక్తంగా వారి పరిధిలో గల అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలలో యువత మత్తు పదార్థాలకు బానిస కావడం ద్వారా ఎదుర్కొనే చట్ట పరమైన అనేక సమస్య ల గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాల ద్వార చైతన్య ప్రచారన్నారు. డ్రగ్స్ నియంత్రణకు పని చేసే స్వచ్ఛంద సంస్థలను కూడా ఇందులో భాగ స్వామ్యం చేయాలన్నారు. చిత్తూరు జిల్లా కు సరిహద్దు గా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉండడంతో ఇతర రాష్ట్రాల నుండి డ్రగ్స్ జిల్లాకు సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నందున ఆర్టీసీ అధికారులు చెన్నై, బెంగళూరు నుండి వచ్చే ఆర్ టీ సి బస్సుల్లో తనిఖీ లు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లాలో డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖకు ప్రజలు సహకారం కూడా అవసరమని, రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రధాన కూడళ్లలో రాత్రి సమయంలో గట్టి నిఘ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు డ్రగ్స్ కు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు టోల్

2

అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు

రైతుల ఖాతాల్లో నేడు నగదు జమ

జిల్లాలో సమృద్ధిగా యూరియా - జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: జిల్లాలో అర్హత కలిగిన రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత నిధులను నేడు (నవంబర్ 19)న రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధుల జమకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని, దేశవ్యాప్తంగా పీఎం కిసాన్ నగదు జమ కార్యక్రమాన్ని ప్రధాని ప్రారంభించనుండగా, రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కడప జిల్లా కమలాపురం నుంచి ప్రారంభిస్తారని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో రైతులు కార్యక్రమాన్ని వీక్షించేలా తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు పథక లబ్ధులు, ధాన్యం సేకరణ, ఎంఎస్‌పి, కొనుగోలు చేసే వరి రకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని, 12 వేల మెట్రిక్ టన్నులు విక్రయమవగా, 8 వేల మెట్రిక్ టన్నులు స్టాక్‌లో ఉన్నట్లు, ప్రతి ఎకరాకు కనీసం 3 బస్తాలు యూరియా అందిస్తామని తెలిపారు. రైతుల్లో అపోహలు లేకుండా వ్యవసాయ, రెవెన్యూ శాఖలు క్షేత్రస్థాయిలో స్పష్టం చేయాలని సూచించారు. నేడు జరిగే కార్యక్రమానికి తహశీల్దార్లు, ఆర్డీవోలు, వ్యవసాయ అధికారులు, విఆర్ఓలు, విఆర్ఏలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. నిధులు జమ కాని రైతులకు బ్యాంక్/ఎన్పీసీఎల్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పలమనేరు పోలీస్ స్టేషన్లో హాజరైన వెంకటే గౌడ

విశాలాంధ్ర-పలమనేరు :మున్సిపాలిటీ పరిధిలోని గుడియాత్తం రోడ్డులో ఓ స్థలం వద్ద జరిగిన గొడవలో మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ, అనుచరులపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసు విషయమై 41 ఏ నోటీసులు తీసుకు నేందుకు వెంకటే గౌడ మంగళవారం పోలీస్ స్టేషన్కు హాజరయ్యారు. లాయర్తో పాటూ వచ్చిన ఆయనకు ఎస్సై స్వర్ణ తేజ సంతకాలు తీసుకుని నోటీసులు అందజేశారు. ఆయనతో పాటూ మరో పది మందిపై కేసులు నమోదు కాగా.. అందరూ స్టేషన్ బెయిల్ తీసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ...ప్రభుత్వం చేస్తున్న తప్పులను, అప్రజాస్వామిక విధానాలను ఎత్తి చూపడం ప్రతిపక్ష పార్టీ బాధ్యత. అధికారాన్ని అడ్డం పెట్టుకుని టీడీపీ నాయకులు చేస్తున్న అక్రమాలు, అవినీతి, దారుణాలు, దౌర్జన్యాలపై ప్రశ్నిస్తున్నందుకే అక్రమ కేసులు పెడతామని, అరెస్ట్ చేస్తామని చెప్పాలనుకుంటున్నారా అని పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ ప్రశ్నించారు. నాయకులు హేమంత్ కుమార్ రెడ్డి, చంద్రప్ప, ప్రహల్లాద, నాగరాజు, రెడ్డపరెడ్డి, కమల భాష, ముజ్జు తదితరులు ఉన్నారు.

దీపక్ రెడ్డిని కలిసిన గాలి మురళినాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీడీపీ రాయలసీమ జోనల్ ఏరియా కో-ఆర్డినేటర్ దీపక్ రెడ్డిని మంగళవారం తొట్టంబేడు మండల మాజీ అధ్యక్షులు గాలి మురళినాయుడు తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గాలి మురళినాయుడు తన వ్యక్తిగత వివరాలను దీపక్ రెడ్డికి అందజేశారు. అమ కుటుంబం టీడీపీకి చేసిన సేవలను ఆయన దీపక్ రెడ్డికి వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి, తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి చెన్న రాఘవులు యాదవ్ పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్య లు సత్వరం పరిష్కరించాలి

యర్రావారిపాలెం రెవిన్యూ సదస్సు లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-యర్రావారిపాలెం చంద్రగిరి నియోజకవర్గం, యర్రావారిపాలెం మండలం తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆర్డీవో రామ్మోహన్ హాజరయ్యారు. ప్రజలకు న్యాయం జరగాలని ఉద్దేశంతోనే ప్రజా దర్బారు కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై రెవెన్యూ అధికారులను ఉంచి అర్జీదారులకు న్యాయం చేయాలన్న ఎమ్మెల్యే గారి ఉద్దేశం బాగుందని తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ అన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విధిగా ప్రతి రెవెన్యూ ఉద్యోగి హాజరు అవ్వాల్సిందేననిఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. రెవెన్యూ సమస్యతో వచ్చిన ప్రతి అర్జీదారుడికి అధికారులు రసీదులు ఇచ్చి వారికి తగిన న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యే తెలిపారు. తక్షణం సమస్య పరిష్కారం కాకపోతే ఎందుకు సమస్య పరిష్కారం కాలేదో అర్జీదారునికి వివరించాలన్నారు. మండలంలోని చిన్నచిన్న రెవెన్యూ సమస్యలు సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలన్నారు.. మరికొన్ని న్యాయ న్యాయాలను పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపండి అని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కోర్టు ద్వారా పరిష్కారమయ్యే సమస్యలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని ప్రజలకు ఆర్డీఓ రామ్మోహన్ తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తహసిల్దార్ కార్యాలయంలో ఉండి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యలను సవివరంగా ఎమ్మెల్యే పులివర్తి నాని విన్నారు. మండలంలో రెవెన్యూ సమస్యలపై సుమారు 250 అర్జీలు వచ్చాయని వాటికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి రెవెన్యూ అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

అకాల శిశువుల సంరక్షణపై అవగాహన అవసరం

ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే సందర్భంగా ప్రసూతి వైద్యశాలలో అవగాహన

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే ని పురస్కరించుకొని తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో సూపరింటెండెంట్ డా. ప్రమీలదేవి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సివిల్ సర్జన్ ఆర్ఎంవో డా.రామనారాయణ రెడ్డి సివిల్ సర్జన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ప్రమీలదేవి మాట్లాడుతూ.. అకాల జననం వల్ల శిశువులు, కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలు, నెలలు నిండక పుట్టిన శిశువుల సంరక్షణ ప్రాముఖ్యతపై నిపుణులు వివరించారు. డబ్ల్యూహెచ్వో సూచించిన ‘ ఆరోగ్యకరమైన ప్రారంభాలు ఆశాజనక భవిష్యత్తులు’ అని గర్భధారణ ముందు నుంచే తల్లి ఆరోగ్య సంరక్షణ ప్రారంభమై ప్రసవానంతరం వరకు కొనసాగాలన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం, తేలికపాటి వ్యాయామం, వైద్యుల సూచించిన పరీక్షలు, చికిత్సలు క్రమం తప్పకుండా చేయించుకోవడం, మానసిక ప్రశాంతత కోసం ధ్యానం వంటి పద్ధతులు అలవర్చుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను వినియోగించాలని సూచించారు. డా. రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి పది మందిలో ఒక శిశువు అకాలంగా పుడుతున్నాడని, ఇది ఐదేళ్ల లోపు పిల్లల మరణాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. తల్లి శిశు మరణాలను తగ్గించడానికి సమయానుకూల వైద్యసేవలు, కుటుంబ మద్దతు అత్యంత కీలకమని తెలిపారు. లెక్చరర్ హెల్త్ ఎడ్యుకేషన్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా. నిర్మలమ్మ మాట్లాడుతూ.. గర్భిణికి శారీరక, మానసిక బలం అందించడం కుటుంబ సభ్యుల బాధ్యతన్నది వివరించారు. పుట్టబోయే శిశువుతో తల్లి మాట్లాడడం, సంగీతం వినడం, పఠనం వంటి మంచి అలవాట్లు మానసిక ప్రశాంతతను పెంపొందిస్తాయని చెప్పారు. పుట్టిన శిశువుకు మొదటి నెలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ముర్రుపాలను ప్రాధాన్యత ఇవ్వడం, మహిళల్లో బ్రెస్ట్‌కాన్సర్ నివారణ వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీకర్, మెడికల్ సిబ్బంది, మిడ్‌వైఫరీ ట్రైనీలు తదితరులు పాల్గొన్నారు.

జనగణనతోపాటే కులగణన చేపట్టాలి

(మొదటి పేజి తరువాయి) సిపిఐ జాతీయ పిలుపుమేరకు సోమవారం చిత్తూరు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి కే. శివారెడ్డి లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి రోజు ఏదో ఒక రాష్ట్రంలో దళితుల పైన ఆదివాసులపైన మహిళల పైన ముస్లిం, క్రిస్టియన్ల మైనారిటీల పైన దాడులను జరుగుతూనే ఉన్నాయని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో దాడులు విచ్చలవిడిగా జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. ప్రధాని మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బహుజనలో కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు చేసే తప్ప కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి రాదన్నారు .కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణన తో పాటు కుల గణన చేపట్టడంతో అన్ని వర్గాల వారికి అన్ని రంగాల్లో రిజర్వేషన్లు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి గత 11 ఏళ్ళ కాలంలో దళిత,గిరిజన, మైనార్టీ, వర్గాలపై దాడులు మితిమీరి పోయాయన్నారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతుందన్నారు. అణిచివేత అంటరానితనం కుల మత వివక్షత హింస పెట్రేగిపోతున్నట్లు చెప్పారు. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని గత స్థానిక సంస్థల్లో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులు బీసీలు కోల్పోయారని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వం జనాభ లెక్క సందర్భంగా కులగణ ను చేపట్టి అందుకని ఎస్సీ, ఎస్టీ,బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందని అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా జనగణలో కులగణను చేపట్టి కులాల ప్రతిపాదన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని నాగరాజు శివ రెడ్డి కోరారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యకు హక్కులను హరించే దుష్టశక్తులను తిప్పికొట్టేందుకు దళితులు గిరిజనులు బహుజనులు మైనార్టీలు ఐక్యమై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి గోపీనాథ్, పార్టీ సీనియర్ నాయకులు మణి, దాసరి చంద్ర, విజయ్ కుమార్, రఘు, గజేంద్ర బాబు, బాలాజీ రావు, జమీలాభి, కోమల, దేవయాని, కవితా రెడ్డి, కుమారి, బాబు, రఫీ, జలంధరన్, చాంద్ బాషా, గణేష్, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజి తరువాయి) ఫ్రీ నెంబర్ 1972 కలదని లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందివ్వాలని తెలిపారు... జిల్లా లో డ్రగ్స్ నియంత్రణకు రానున్న 120 రోజుల్లో జిల్లా యంత్రాంగంతో పోలీస్ శాఖ సంయుక్తం గా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్ రెడ్డి, డీఈఓ వరలక్ష్మి, ఆర్టీవో నిరంజన్ రెడ్డి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వరసిద్ధుని సన్నిధిలో రాజ్యసభ సభ్యులు

విశాలాంధ్ర -పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం,శ్రీ స్వామివారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు అజిత్ మాధవరావు గోపచడే , స్వామివారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు సూపర్డెంట్ కోదండపాణి టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

IN THE COURT OF SUBORDINATE JUDGE AT TIRUTTANI

MCOP.No.50/2023

Subbulu

....Petitioner

Vs

Mr. Devendra Satram & another

.....Respondents

To,

R1. Mr. Devendra Satram
No. 19-13-562 Biragipatteda
Tirupathi Urban, Andhra Pradesh - 517501.

Please Take notice that in the above Petition for motor accident claim petition filed by the petitioner hence publication was ordered for your appearance on 09/12/2025 hence you appear in person or through an Advocate on 09/12/2025 at 10:30 AM before Hon'ble Sub-Court at Tiruttani failing which exparte order may be passed.

Cell: 9952279266

P.C.Santhya Rani MA,BL
Advocate
Tiruttani.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION):: PUTTUR.
O.S.No.168/2022

Between:-
Prakash Nagappa Mudaliar@
N. Prakash Mudali
...Plaintiff

And:-
A. Arjuna Reddy and others
...Defendants

To
SUMMONS TO DEFENDANT No.12. D12.P.R.Kumar, S/o P.A.Raju, D.No. 12-370, B.C.Colony, Narayanavanam Village & Mandal, Tirupati district.

Sir,
Please take summons that the plaintiff filed the above suit against you and others for declaration of title, permanent injunction and other reliefs in res pect of the plaint schedule properties and the said suit and I.A.No.1643/ 2022 were posted to 08-12-2025 for your appearance. If you have got any objections you may appear on 08-12-2025 at 10.30 A.M. either in person or through your counsel and file your objections. Inthe event of your failure, the matter will be decided exparte.

Hearing date: 08-12-2025

Sri K. Purushotham, M.A., B.L.,
Advocate for plaintiff,

టిడిపి నాయకుడు బుల్లెట్ ఆనందయ్య మృతి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పట్టణం పల్లావు వీధిలో నివసిస్తున్న టిడిపి నాయకుడు బుల్లెట్ ఆనందయ్య(69) మంగళవారం మధ్యాహ్నం మృతి చెందారు. గత కొంతకాలంగా బుల్లెట్ ఆనందయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందు తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో బుల్లెట్ ఆనందయ్య మృతి చెందినట్లు బంధువులు చెప్పారు. అంత్యక్రియ దహన సంస్కారాలు బుధవారం జరుగు తుందని కుటుంబ సభ్యులు తెలిపారు. టిడిపి నాయకుడు బుల్లెట్ ఆనందయ్య మృతి పట్ల నియోజవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి, స్థానిక నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శివకుమార్ నాయుడు, మురళి(చికెన్ చిన్న), శ్యాం ప్రసాద్ రెడ్డి, మాస్టర్ స్కూల్ అధినేత శ్రీనివాసులు రెడ్డి తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

జవహర్ నవోదయలో

6వ తరగతి ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు విడుదల

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం వలసపల్లి వద్ద ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో 2026 – 27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశానికి సంబంధించిన ఎంపిక పరీక్ష హాల్ టికెట్ లకు డౌన్‌లోడ్ ప్రారంభమైందని ప్రిన్సిపాల్ గీత ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో స్థాపించిన 23 కేంద్రాల్లో ఈ ప్రవేశ పరీక్షను డిసెంబర్ 13న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదివరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ హాల్ టికెట్లను https://navodaya.gov.in. https://cbseitms.rcil.gov.in/nvs వెబ్‌సైట్ల ద్వారా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 8919956395, 8074305048 నంబర్లను సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో తెలియజేశారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - వి. కోట: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో బాగంగా వివిధ పాఠశాలలో గ్రంథాలయాల ప్రాముఖ్యత పై విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. డ్రాయింగ్, క్విజ్, మ్యూజికల్ చైర్స్ పోటీలు పెట్టారు. ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి అలాగే వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేయనున్నట్లు గ్రంథాలయాధికారి మహ్మద్ వహాబ్ తెలిపారు. కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు టి. మంజుల పాల్గొన్నారు.

విశ్వం వరల్డ్ రికార్డ్ అందుకున్న మయూరి శ్యామ్ యాదవ్

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పట్టణంలోని ప్రముఖ సామాజికవేత్త సేవా దృక్పరుడు డాక్టర్ బండి శ్యామసుందర రావు(మయూరి శ్యామ్ యాదవ్) మరొక అరుదైన రికార్డ్ సాధించారు. మయూరి శ్యామ్ యాదవ్ చేసినటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు గుర్తించి "విశ్వం వరల్డ్ రికార్డ్" అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లా డుతూ నాకు ఈ అవార్డు దక్కడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా విద్యా, వైద్యం మరియు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఆ దేవ దేవుడు శ్రీకృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు నాకు జన్మనిచ్చినటువంటి తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి వనమ్మ, కృష్ణయ్య దీవెనలతో పాటు మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కళ్యాణ మండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

"లెప్రసీ నిర్మూలన నిమోనియా పై అవగాహన"

విశాలాంధ్ర- శాంతిపురం: లెప్రసీ కుష్టు వ్యాధి నిర్మూలించడానికి, నిమోనియా పై అవగాహన కల్పించడానికి, ప్రతి ఇంటికి వెళుతున్నట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వంశీకృష్ణ తెలియజేశారు. ప్రధానంగా ప్రతి సంవత్సరం లెప్రసీ (కుష్టు) వ్యాధిగ్రస్తులను పరీక్షించి చర్యలు తీసుకుంటారని, అదేవిధంగా ఒంటిపై తెల్ల మచ్చలు ఉండి స్పర్శ జ్ఞానం లేకుండా ఉన్నట్లయితే వారి రక్త నమూనాలను సేకరించి ల్యాబ్ నకు పంపి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, పాజిటివ్ వస్తే ట్రీట్మెంట్ అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు, 0నుండి 8 సంవత్సరాల లోపు పిల్లలకు ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నట్లయితే నిమోనియా పరీక్షలు జరిపించి దానిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఆయాసం జ్వరం రావడం బరువు తగ్గడం వంటి పరిణామాలు కనిపిస్తే దగ్గరలోని ఆరోగ్య కేంద్రమునకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని, పరీక్షలు జరపడానికి కావలసినటువంటి సదుపాయాలు తమ ఆరోగ్య కేంద్రంలో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగపర్చుకోవాలని, ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

సామాజిక న్యాయం - సమానత్వం - ఆత్మ గౌరవం' కోసం

పోరాటం తప్పదు : సీపీఐ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాపిత ఆందోళనలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపులో భాగంగా సూళ్లూరుపేట అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటియుసి సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రబాబు ఇలప మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని, దేశంలో మతోన్మాద పాలన సాగుతోంది. అణిచివేత, అంతరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారు. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయి. ఈ పరిస్థితులలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామిక హక్కులను హరించే దుష్ట శక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడేందుకు మనమంతా పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు ఈ నేపథ్యంలో సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు 'సామాజిక న్యాయం – సమానత్వం – ఆత్మ గౌరవం' కోసం, జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మరిన్ని ప్రజా ఉద్యమాలకు సిద్ధపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సభ్యులు తొండ రమణయ్య, జిల్లా సమితి సభ్యులు శ్రీనివాసులు ప్రభుదాస్ పట్టణ సహాయ కార్యదర్శి బాలు ఏఐటియుసి నాయకులు చేపల శీనయ్య, ఆటో యూనియన్ నాయకులు కోటయ్య సుధా హరి నాగరాజు వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి:ఎంపిడిఓ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించే విధంగా అధికారులు ప్రజాప్రతి నిధులు సమిష్టిగా తీర్చేయా లని ఎంపీడీవో వెంకటరత్నమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం థీమ్ 5 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఎల్.ఎస్.డి.జి. థీమ్ 5 లో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించడం గ్రామీణ ప్రాంతాలలో ప్లాస్టిక్ నిర్మూలన తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం వేస్ట్ ని ఎన్ని రకాలుగా వాటిని రీసైకిల్ ఎలా చేస్తారు పై వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నివారణకు చేపట్టవలసిన సూత్రాలు మరియు పర్యావరణ పరిరక్షణ గురించి చెట్లు నాటడం వ్యర్థాలు పరిసరాలు ఉండకూడదు అలాంటి వాటిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాజేష్, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఉప సర్పంచ్ లు రిసోర్స్ పర్సన్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

పరస్పరం నినాదమే సహకారం

సహకార సబ్ డివిజనల్ అధికారి రవిబాబు

విశాలాంధ్ర - చంద్రగిరి: ఒకరికొరకు అందరూ అందరి కొరకు ఒకరు పరస్పరం కృషి చేయడమే సహకారమని సహకార సబ్ డివిజనల్ అధికారి రవిబాబు తెలిపారు. స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంస్థల లిమిటెడ్ (స్వమాక్స్) మరియు సబ్ డివిజను సహకారశాఖ, చంద్రగిరి ఆధ్వర్యములో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్వమాక్స్ పాలక వర్గ సభ్యురాలు బి.పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సహకార సబ్ డివిజనల్ అధికారి రవిబాబు హాజరై సభ్యులను ఉద్దేశించి సహకార వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమములో స్వమాక్స్ సభ్యులు మరియు సహకార సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్లు వల్లిబాషా, సుబ్రమణ్యం, స్వమాక్స్ సిబ్బంది పి. సుబ్రమణ్యం, ఎం.రవి, ఇ. యుగందర్, అంజప్ప, వెంకటేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు .

కుష్టు వ్యాధిని అంతం చేద్దాం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : కుష్టి వ్యాధి వారోత్సవాలు గ్రామాలలో విజయప్రదం చేయాలంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం కుష్టు వ్యాధి నిర్మూలన పై ముందస్తుగా ర్యాలీ నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు. స్పర్శ లేని మచ్చలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పుష్పాల సుశీలమ్మను

పరామర్శించిన పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: మండలం లోని ఎ. రంగంపేట గ్రామపంచాయతీకి చెందిన టిడిపి వీరాభిమాని పుష్పాల సుశీలమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి మంగళవారం సుశీలమ్మ స్వగృహానికి వచ్చి పరామర్శించారు. ఆరోగ్య సమస్యలపై ఆరాతీసి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లీలా, పావని, కవిత, శారద , కుమారి, బొమ్మల రవి ,ముబ్బు జ్ఞాన శేఖర్, దేవిలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ కు తప్పని తిప్పలు

విశాలాంధ్ర-రొంపిచెర్ల:. ఆధార్ కార్డు అప్డేట్ చేసుకునేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఆధార్ అప్డేట్ చేసుకునేందుకు పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసింది. అయితే అక్కడ సచివాలయ సిబ్బంది సక్రమంగా పనిచేయకపోవడంతో నెలల పొడవున విద్యార్థులు, తల్లిదండ్రులు ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతు న్నారు. రోజుకు 15 నుంచి 20 మందికి మాత్రమే ఆధార అప్డేట్ చేస్తున్నారని తెలిపారు . ఇతర ప్రాంతాల్లో రోజుకు 40 నుంచి 50 మంది విద్యార్థులకు ఆధార అప్డేట్ చేస్తుంటే రొంపిచెర్ల లో మాత్రం కనీసం 15 మందికి కూడా చేయడం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు ఫింగర్ ప్రింట్స్ సక్రమంగా లేకపోవడంతో ఆధార్ అప్డేట్ చేయడం ఆలస్యం అవుతుందని అన్నారు.

ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని కోఆపరేటివ్ టౌన్బ్యాంకు ఆవరణంలో మంగళవారం ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలను నిర్వహించారు. అందులో భాగంగా సహకార జెండాను ఆవిష్కరించారు. స్వీట్లు పంచిపెట్టారు. సహకార వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ విజయకుమార్, కోఆపరేటివ్ టౌన్బ్యాంకు పాలకమండలి చైర్మన్ ఖాదర్ బాషా, సభ్యులు, సీఈవో ధనంజయులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది తప్పక హాజరు నమోదు చేయాలి

విశాలాంధ్ర -తిరుపతి : సచివాలయ కార్యదర్శులు ప్రతి రోజూ హాజరు నమోదు తప్పక చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం నగరంలోని కెనడి నగర్ లోని 12, 13 వార్డు సచివాలయాలను, డి అడిక్షన్ సెంటర్ ను తనిఖీ చేశారు. సచివాలయాల్లో సిబ్బంది హాజరు నమోదును పరిశీలించారు, ప్రజల వద్ద నుండి ఎలాంటి వినతులు వస్తున్నాయని తెలుసుకున్నారు. హాజరు నమోదు, కార్యాలయం విధుల రిజిస్టర్ ను పరిశీలించారు. డి అడిక్షన్ సెంటర్ సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల కార్యదర్శులు ఖచ్చితంగా హాజరు నమోదు చేయాలని తెలిపారు. ఏదైనా ఫీల్డ్ కి వెళ్లినా మూవ్మెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. సమస్యలతో వచ్చిన ప్రజలతో మాట్లాడి వాటిని వీలైనంత మేరకు పరిష్కరించాలని అన్నారు. అలా కాని పక్షంలో మీ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలిపారు. డి అడిక్షన్ (మత్తు వ్యసనపరుల చికిత్స కేంద్రం) సెంటర్ ను పరిశీలించి, ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. ఈ సెంటర్ కు వచ్చే వారికి నాణ్యమైన చికిత్స అందించాలని తెలిపారు. మరోసారి మత్తు పదార్థాలు వినియోగించకుండా పరివర్తన తీసుకురావాలని తెలిపారు. వారివారి విధులను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, సచివాలయ కార్యదర్శులు, డి అడిక్షన్ సెంటర్ సిబ్బంది ఉన్నారు.

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



విశాలాంధ్ర -పుత్తూరు :58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు లో భాగంగా శాఖ గ్రంథాలయము పుత్తూరు తరపున మంగళవారం ఉదయం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచనవ కృత్య డ్రాయింగ్ వంటి పలు అంశాల్లో పోటీలో నిర్వహిం చారు. ఈ పోటీల్లో జడ్పీ హైస్కూల్ బాలుర ఉన్నత జడ్పీ హైస్కూల్ మెయిన్ ఎంపీపీ స్కూల్ కాపు స్ట్రీట్ ఎంపీపీ స్కూల్ పిఐస్ నగర్ పాఠశాలలో పలు ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన వకృత్య డ్రాయింగ్ వంటి పోటీలో నిర్వహించడం జరిగింది జిల్లా గ్రంథాలయం సంస్థ కార్యదర్శి ఆర్విఆర్ ఎస్ఎస్ శర్మ ఈరోజు జడ్పీహెచ్ బాలికల ఉన్నత పాఠశాలలో నందు నిర్వహిస్తున్న డ్రాయింగ్ వ్యాస రచన పోటీల్లో ఆకస్మికంగా సందర్శించడం జరిగింది విద్యార్థులు పాల్గొన్నట్టు పోటీలను పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రంథాలయాధి కారిణి కే మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల వైద్య శిబిరంలో అన్ని సౌకర్యాలు ఉండాలి

విశాలాంధ్ర- కార్వేటినగరం : చిత్తూరు జిల్లా కార్వేటినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 20వ తేదీ గురువారం నిర్వహించే వికలాంగుల వైద్య శిబిరంలో అన్ని సౌకర్యాలు భేష్ గా ఉండేలా చర్యలు చేపట్టాలని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీదేవి అన్నారు. మంగళవారం ఉదయం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించి అక్కడ అన్ని సౌకర్యాలు లేక పోవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్థలాన్ని పరిశీలించారు. ఇక్కడ అందరికీ సరిపడా మైదానం ఉండడంతో ఈ స్థలాన్ని ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. గురువారం వచ్చే లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళ పోలీసులను ఏర్పాటు చేయాలని ఎంపీడీవో, తాహసిల్దార్ లను ఆదేశించారు. వైద్య శిబిరానికి వచ్చేవారికి అన్ని సౌకర్యాలు నీళ్లు భోజనం వసతి దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు. మండల స్థాయి అధికారులు సమిష్టి కృషితో ఈ ప్రోగ్రాంని సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. కార్వేటినగరంలో కార్వేటి నగరం పాలసముద్రం శ్రీ రంగరాజపురం వెదురుకుప్పం గంగాధర్ నెల్లూరు మండలాల నుంచి వికలాంగులు పాల్గొంటారన్నారు. సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు జాగ్రత్తగా వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. పిడి వెంట ఎంపీడీవో టీ చంద్రమౌళి తహసిల్దార్ నాగరాజు ప్రిన్సిపాల్ స్వరూప కార్యదర్శి సెల్వి సచివాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

రైల్వే ప్రాజెక్టులు, శ్రీ సిటీ, క్రిస్ సిటీ

భూసేకరణ పూర్తి చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: రైల్వే ప్రాజెక్టులు, క్రిస్ సిటీ, శ్రీ సిటీ, దుగ్గరాజపట్నం అభివృద్ధి పనులు, వైజాగ్,చెన్నై కారిడార్ పైప్లైన్ నిర్మాణం వంటి కీలక ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. కలెక్టరేట్లో వర్చువల్ విధానంలో జరిగిన సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, రైల్వే సీపీఎమ్ బీఎన్ఎస్ చలం, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు. రేణిగుంట,పూడి, రేణిగుంట,గూడూరు, తిరుపతి,పాకాల, అరక్కోణం,రేణిగుంట వంటి రైల్వే లైన్ పనుల పురోగతి, క్రిస్ సిటీ, శ్రీ సిటీలో భూసేకరణ పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీవోలను ఆదేశించారు. దుగ్గరాజపట్నం పనులు, ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు, పైప్లైన్ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీవోలు బాను ప్రకాశ్ రెడ్డి, కిరణ్మయి, రైల్వే డిప్యూటీ సీఈ వామనమూర్తి, రైల్వే ప్రాజెక్టు ఏఈ రాధాకృష్ణ, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, డీఐసీ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, సత్యవేడు, వాకాడు కోట తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ప్రైవేటీకరణపై సంతకాల సేకరణ

విశాలాంధ్ర- సత్యవేడు: రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ కోటి మంది సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టింది.రాష్ట్ర వైఎస్ఆర్సిపి పిలుపుమేరకు మంగళవారం తిరుపతి జిల్లా సత్యవేడు పార్టీ కార్యాలయంలో పలువురు వైకాపా నాయకులనుంచి సంతకాల సేకరణ ప్రక్రియను వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా పలువురు వైఎస్ఆర్సిపి నాయకులనుంచి సుశీల్ కుమార్ రెడ్డి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బెల్ట్ రమేష్, ఎంపీటీసీ సరవన, రాబర్ట్, గురు ప్రసాద్,పలని,శ్రీధర్ రెడ్డి,పునీత్ కుమార్,ఎంపీ రవి,వ ఎస్తానమ్మ, మాణిక్యం, చిన్నబ్బ, కనకరాజు,రాము,టెంకాయల కృష్ణయ్య పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళలపై దాడులు ఆపాలి

విశాలాంధ్ర- గూడూరు: బీజేపీ పాలనలో దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళలపై దాడులు మితిమీరిపోతున్నాయని సీపీఐ నాయకులు ధ్వజమెత్తారు. గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్లో సీపీఐ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం రాష్ట్రంలో జన గణనలో కులగణన చేపట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, మహిళలపై దాడులు మితిమీరిపో తున్నాయన్నారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న సీపీఐకి బీఎస్పీ అండగా ఉంటుందన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జే. శశి కుమార్ మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ దేశంలో హిదుత్వాను పెంచేందుకు ముస్లిమ్స్, క్రిస్టియన్ల పై దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యకం చేశారు. ఏఐటీయూసీ నియోజ కవర్గ అధ్యక్షులు సీవీఆర్. కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనారి టీలు, మహిళలపై దాడులు పెరిగిపోతున్నా యన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, సీపీఐ నాయకులు వై. సునీల్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మందా రాఘవులు, సంపూర్ణ, వెంకటమ్మ, లక్ష్మి, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటయ్య, అంకయ్య, చాన్ బాషా, ఏఐఎస్ఎఫ్ నాయకులు రిజ్వాన్, పాల్గొన్నారు.

వికలాంగులకు సహాయపడాలి:ఎంపిడివో

విశాలాంధ్ర- కార్వేటినగరం : కార్వేటినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 20వ తేదీన జరిగే వికలాంగులు, వృద్ధులకు పౌరుల శారీరక అవసరాలను గుర్తించడం జరుగుతుందని ఎంపీడీవో టీ చంద్రమౌళి పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు అదేవిధంగా సచివాలయ సిబ్బంది వచ్చిన వాళ్ళకి అసౌకర్యం కలకుండా చూడాలని ఆదేశించారు.

పిఏసిఎస్ లో 72వ సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరు పిఏసిఎస్ నందు 72వ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు ఎం మోహన్ నాయుడు సహకార జెండాని ఆవిష్కరించి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సహకార వ్యవస్థ 1904వ సంవత్సరం భారతదేశంలో ప్రవేశపెట్టారు అప్పటినుండి సహకార సంఘాలు మరియు సహకార బ్యాంకులు అభివృద్ధి చెందుతూ రైతులకు ఖాతాదారులకు సేవలను అందిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఇమ్మానుయేల్, జ్యోతి మండడి మరియు సహకార శాఖ సుధాకర్, బ్యాంక్ మేనేజరు గోమతి, సూపర్వైజర్ చంద్రశేఖర్, బ్యాంకు సిబ్బంది సీఈవో శ్రీ వి ఎస్ విజయ్ కుమార్ రెడ్డి, మన స్వామి, బాబు, హరిబాబు పాల్గొన్నారు.

నదీ హారతులకు ఏర్పాటు ముమ్మరం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వ రాలయం ఆధ్వర్యంలో బుధవారం స్వర్ణముఖిలో కార్తీక మాసం పురస్కరించుకుని నదీ హారతులు సమర్పించనున్నారు. దీంతో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. నదిలో హారతులు ఇచ్చేందుకు వేదిక, భక్తులు వీక్షించేందుకు తగిన ఏర్పాట్లును కూడా ముమ్మరం చేశారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగు ఏర్పాట్లు ఆలయ అధికారులు చేస్తున్నారు. పట్టణంలో విద్యుత్ దీపకాంతులు ధగధగలా దుతున్నాయి.

బలహీనులపై దాడులు నివారించండి: సీపీఐ

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగిన కార్యక్రమంలో సీపీఐ నాయకులు శివకుమార్, గోపి, చందు, మురళి తదితరులు పాల్గొన్నారు. జరుగుతున్న దాడు లపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినా దా లు చేశారు. ఏర్పేడు తహసిల్దార్ కార్యాలయం వద్ద పార్టీ నాయ కుడు గురవయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కుల గణన, జనగణన చేయాలని దాడులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోనాయకులు శివ, మల్లికార్జున్, మణి పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో బంగ్లాదేశ్ మఠం సభ్యులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బంగ్లాదేశ్ లోని రామకృష్ణ మఠం ప్రతినిధులు మంగళవారం శ్రీకాళహస్తి ఆలయా నికి విచ్చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యదర్శి అయితా మురళీకృష్ణ వారికి స్వాగతం పలికి స్వామి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేయించారు. బంగ్లాదేశ్ లోని రామకృష్ణ మఠంకు చెందిన స్వామి సత్యాస్థా నంద, స్వామి సచ్చిదానంద, స్వామి మాత్రానంద, స్వామి ఆదినాథానంద స్వామి, అమ్మ వార్ల సేవలో పాల్గొన్నారు.

బాల్య వివాహాల పై అవగాహన

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండల పరిధిలో పెద్ద పాండురు హైస్కూల్లో మంగళ వారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా (సిడిపిఓ) దేవ కుమారి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే వివాహంలతో వచ్చే సమస్యల గురించి పిల్లలకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శిల్ప, లత,పాఠశాల ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ ముని సుబ్రహ్మణ్యం, ఆరోగ్య పర్యవేక్షకురాలు, ఆరోగ్య కార్యకర్త ఆశలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం, తవనంపల్లి మండలం కేంద్రం పట్నం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పూతలపట్టు శాసన సభ్యులు డా . కలికిరి మురళీ మోహన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సచివాలయ సిబ్బంది పనితీరు పరీక్షించి అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే హాజరు పట్టికలో సంతకం చేయని ఉద్యోగులు , ప్రజల నుంచి వచ్చిన వినతుల సమాచారం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి మండలం పార్టీ అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, గాలి దిలీప్,క్లస్టర్ ఇంచార్జ్ ప్రవీణ్ నాయుడు,సింగిల్ విండో ఛైర్మన్ రంజిత్ రెడ్డి,హరిబాబు నాయుడు, పట్నం గోపి,తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజలు

విశాలాంధ్ర :-వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం పంచాయతీలో గత కొన్ని సంవత్సరములుగా బస్టాండ్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందాన బత్తలవల్లం పంచాయతీ ప్రజలు బస్టాండ్ సౌకర్యం లేక ఇబ్బందులను ఎదుర్కోనక తప్పడంలేదు. పారిశ్రామిక నగరాలకు చేరువలో ఉందనే గానీ, ఇక్కడ బస్టాండ్ సౌఖర్యం కూడా లేకపోవడం గమనార్హం. ఒకపక్క ప్రముఖ పారిశ్రామిక కేంద్రం శ్రీ సిటీ, మరోపక్క అపాచీ పరిశ్రమ లకు ఇక్కడ నుండి ఉద్యోగరీత్యా వెలుతున్న వారి సంఖ్య ఎక్కువే. అలాగే కళాశాలకు వెళ్ళే విద్యార్థులు, గ్రామప్రజలు నిత్యం ఎండైనా,వానైనా నిలవ నీడలేక రోడ్డు పక్కనే బస్సుకోసం పడి కాపులు కాయాల్సిన పరిస్థితి ఉంది. ఇక్కడ బస్టాండ్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న ఫలితం లేకపోయింది. ఇకనైనా నాయకులు, సంబంధిత అధికారులు, స్పందించి బత్తల వల్లం గ్రామంలో అధునాతన బస్టాండ్ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంలోనే గ్రామ దేవత శ్రీ బంగారం ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషే కాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా జాతరకు మొదటివారం కావడంతో భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేద్యాన్ని సమర్పించారు. కొందరు భక్తులు వేపాకును చేతులు పట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పరకామణి చోరీ కేసు నిందితులకు శిక్ష తప్పదుః ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర -తిరుపతి : పరకామణి చోరీ కేసులో నిందితులు చట్టప్రకారం శిక్షే కాకుండా కలియుగదైవం శ్రీవేంకటేశ్వర స్వామి శిక్ష నుంచి తప్పించుకోలేరని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హెచ్చరించారు. మాజీ ఏవిఎస్ ఓ సతీష్ కుమార్ మృతిపై టిటిడి మాజీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని ఆయన అన్నారు. సోమవారం తన నివాసంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడారు. పరకామణి చోరీ కేసులో సిఐడి విచారణకు వస్తూ మాజీ ఏవిఎస్ ఓ సతీష్ కుమార్ చనిపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆయన చెప్పారు. ప్రభుత్వం సతీష్ కుమార్ మృతిని సీరియస్ గా తీసుకుని విచారణను సిఐడి డీజీ రవిశంకర్ అయ్యన్నార్ కు అప్పగించిందని ఆయన తెలిపారు. సతీష్ కుమార్ మరణ వార్త తెలిసిన వెంటనే మాజీ టిటిడి ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు ఆత్మహత్య అని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. సతీష్ కుమార్ ను అధికారులు తన పేరు చెప్పమని ఒత్తిడి తేవడంతోనే ఆయన ఆత్మహత్య చేసుకున్నారని కరుణాకర్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. తిరుమలలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి కార్యకలాపాలన్నీ భూమన కరుణాకర్ రెడ్డికి తెలిసే జరిగాయని ఆయన ఆరోపించారు. సతీష్ కుమార్ మృతి తో భూమన కరుణాకర్ రెడ్డికి లింక్ ఉండే అవకాశం ఉందని ఆయన తెలిపారు. పరకామణి కేసుతోపాటు సతీష్ కుమార్ మృతి కేసులో నిందుతులకు చట్టపరంగానే కాకుండా శ్రీవేంకటేశ్వర స్వామి శిక్షకు గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమల నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు ప్రక్షాళన చేపట్టారని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, హరిశంకర్, కెవెంకె లోకేష్, బాబ్జీ పాల్గొన్నారు.

గ్రేటర్ సిటీకి ఏకగ్రీవ ఆమోదంః ఎమ్మెల్యే

విశాలాంధ్ర -తిరుపతి : గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి మరో పది పంచాయితీల విలీనానికి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో గ్రేటర్ సిటీగా తిరుపతిని నిలపడమే నిదర్శనమని ఆయన చెప్పారు. గత నెల 24వ తేది గ్రేటర్ కార్పొరేషన్లో 53 పంచాయితీలను విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయ సమయంలోనే మరికొన్ని పంచాయితీలను కలిపే అవకాశం ఉంది పదిహేను రోజులు గడువు కావాలని చెబితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేసిందని ఆయన విమర్శించారు. చంద్రగిరి, శ్రీకాళహస్తికి చెందిన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలతో చర్చించి కొత్తగా పది పంచాయితీలను విలీనం చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా విలీనానికి ఆమోదం తెలిపిందని ఆయన చెప్పారు. తిరుపతి శరవేగంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని వనరులు ఉన్నాయని ఆయన తెలిపారు. తిరుపతిని మహానగరంగా అభివృద్ధి పరిచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోది సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన చెప్పారు. మేయర్ డాక్టర్ శిరీషా మరి కొన్ని ప్రాంతాలను గ్రేటర్ లో కలపాలని సూచించారని ఆ సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. మేయర్ సూచనలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు తలోమాట మాట్లాడేందుకు ప్రయత్నించటాన్ని ఆయన తప్పుపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ ఒక్కర కోసమో కాకుండా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకున్నారని ఆయన చెప్పారు. విశాఖపట్నం, విజయవాడ తరువాత తిరుపతిని అభివృద్ధిలో నిలిపేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన తెలిపారు. 1886లో మున్సిపల్గా ఏర్పడిన తిరుపతి కాలక్రమంలో గ్రేటర్ గా విస్తరిస్తోందని ఆయన చెప్పారు. గ్రేటర్ కార్పోరేషన్గా తిరుపతి రూపుదిద్దుకోవడంలో కార్పోరేటర్లు, డిప్యూటీ మేయర్లు, కమిషనర్, తాను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

ఆర్.వి ఇండస్ట్రీస్ ప్రారంభం

విశాలాంధ్ర-పూతల పట్టు:మండలంలో ఆర్వి ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవములో ముఖ్య అతిథిగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ వి ఇండస్ట్రీస్ అధినేతకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వేలాది మందికి ఆవశ్యక పారిశ్రామితలకు ఆదర్శంగా నిలవాలని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సూరిబాబు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ టీ పూర్ణం అమరరాజ ఫ్యాక్టరీ అరుణ్ కుమార్ పి .ఎబాలకృష్ణ రెడ్డి ఎ.డి.చంద్ర శేఖర్ రెడ్డి టిడిపి నేతలురాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, పూతలపట్టు గుంటూరు మురళి . సుబ్బరాయుడు రమేష్ నటరాజన్ వీరభద్రయ్య కస్తూరమ పాల్గొన్నారు. ప్రారంభోత్సవంలో జనసేన నాయకులు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బంగారుపాలెం మండల సీనియర్ నాయకులు శాంతమూర్తి,ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్,కార్యదర్శి అనిల్ కుమార్,కిషోర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాట ఫలితమే వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు



విశాలాంధ్ర-పుత్తూరు :పుత్తూరు వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని అనేక దఫాలుగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఈ పోరాటాల ఫలితమే పుత్తూరు పట్టణంలోని వీధి వ్యాపారులకు నూతనంగా సర్వే నిర్వహించి గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరిగిందని వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గుర్తింపు కార్డులు వీధి వ్యాపారులకు ఆర్థిక భద్రత కల్పించడమే కాకుండా, వారిని అక్రమ వ్యాపారాలకుదందాలు చేసి నిజమైన వీధి వ్యాపారులను దోచుకు తింటున్న వారికి దూరంగా ఉంచడానికి. కూడా. ఉపయోగపడతాయని అన్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న మున్సిపల్ కమిషనర్ వీధి వర్తక వ్యాపారులు కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది అలాగే ఆయనకు చిరు సత్కారం చేయడం జరిగిందని ఆ వినతి పత్రంలో మొదటిగా వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా వ్యాపారం చేసే ప్రతి ఒక్కరికి కూడా గుర్తింపు కార్డు అందించేలా మెప్మా అధికారులు కూడా బాధ్యత తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం సునీత, సి ఓ లు నీలకంఠం ప్రమీలాలు మరియు ఏఐటీయూసీ పుత్తూరు డివిజన్ కార్యదర్శి చంద్రబాబు, అధ్యక్షులు గోపి, సర్వనా, వీధి వ్యాపారుల సంఘం పుత్తూరు అధ్యక్షులు నవీన్ నాయకులు అను బాబు, అంకయ్య, తిరుపాలు ,అజిత్, భువనేశ్వరి, ఉష తదితరులు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ తిరుపతి జనాభాను 10 లక్షలకు పెంచాలి

విశాలాంధ్ర -తిరుపతి : ఏర్పడుతున్న గ్రేటర్ తిరుపతి జనాభా 7.6 లక్షలకు చేరుతుందని అధికారులు తెలిపారు. అయితే కార్పొరేటర్లు స్పష్టంగా, ధైర్యంగా ప్రజల తరఫున ఒక ముఖ్య డిమాండ్‌ను పెట్టారు. గ్రేటర్ తిరుపతి జనాభాను 10 లక్షలకు పెంచాలనీ, అప్పుడే తిరుపతికి మరింత అభివృద్ధి అవకాశాలు వస్తాయనీ తెలిపారు.గ్రామాలు ఎక్కువగా చేరితే నగర పరిధి పెరుగుతుందని,పరిధి పెరిగిన కొద్దీ మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రణాళికలు తీసుకుని రావచ్చు అన్నారు. అప్పుడే కేంద్ర ప్రభుత్వంనుంచి మరిన్ని నిధులు, పథకాలు పొందే అర్హత వస్తుందని, 10 లక్షలు దాటిన నగరాలకు ప్రత్యేక కేటగిరీ కల్పించబడుతుందన్నారు.దాంతో కేంద్రం నుంచి రోడ్లు, నీటి వనరులు, పార్కులు, శుభ్రత, గృహ నిర్మాణం వంటి రంగాల్లోఅదనపు నిధులు నేరుగా చేరతాయి."గ్రేటర్ తిరుపతిని కొద్ది గ్రామాలకే పరిమితం చేయకుండా అర్హతలు ఉన్న అన్ని గ్రామాలను చేర్చాలి.గ్రేటర్ తిరుపతిని బలోపేతం చేయడం పార్టీల ప్రయోజనం కాదు ం ప్రజల హక్కు!" అంటూ వైసీపీ కార్పొరేటర్లు పేర్కొన్నారు.

ఇళ్ల స్థలాల పంపిణికి అర్హులైన పేదలను గుర్తించండి:ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు :పలమనేరు మున్సిపల్ పరిధిలో ఇంటి పట్టాల పంపిణీకి అర్హులైన పేద లబ్ధిదారుల జాబితాను వెంటనే సిద్ధం చేయాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సూచించారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో రెవిన్యూ,మున్సిపల్ అధికారులతో మంగళవారం ఆయన పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా మున్సిపల్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులకు సంబందించి టౌన్ హాల్, డ్రైనేజీ, చెరువు అభివృద్ధి పనుల తదితరుల అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇదివరకే స్థలాలు కలిగి ఇంటి రుణాలు అవసరమైన లబ్ధిదారులను సైతం వార్డు వారీగా గుర్తించి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని తెలిపారు. అతి త్వరలో పేదలకు పట్టాలు పంపిణీ చేసేలా అధికారులు పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో తహసీల్దార్ ఇన్బనాథన్, మున్సిపల్ కమిషనర్ ఎన్.వి. రమణా రెడ్డి, డీఈ సురేష్, ఏఈ స్నేహప్రియా, టీపీఎస్ ఇందిరా, సర్వేయర్ ఆంజనేయులు తదితరులున్నారు.

124 అంగన్వాడి కేంద్రాలు అప్‌గ్రేడ్

విశాలాంధ్ర - కుప్పం: సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో కుప్పం నియోజకవర్గ పరిధిలోని 124 మినీ అంగన్వాడి కేంద్రాలు మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయబడ్డాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ప్రస్తుతం రూ. 7 వేలు తీసుకుంటున్న అంగన్వాడి సిబ్బందికి పదోన్నతి కల్పించి నెల జీతాన్ని రూ.11,500కు పెంచడం ప్రభుత్వం ద్వారా అమలు చేయబడిందన్నారు. తల్లిదండ్రుల స్థానంలో నిలిచి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రేమ, సేవ, సంరక్షణ అందిస్తున్నారని ప్రతి అంగన్వాడి తల్లులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం కడ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాల అప్గ్రేడ్‌కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అంగన్వాడి టీచర్లతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీఎస్ ఆర్టిసి వైస్ చైర్మన్ పి. ఎస్ మునిరత్నం, తెదేపా నేతలు రాజ్ కుమార్, ప్రేమ్ కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రకృతిని ప్రేమిద్దాం పచ్చదనాన్ని పెంచుదాం :ఎంపీడీవో

విశాలాంధ్ర -పెద్దపంజాణి : మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచులు,ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన పర్యావరణ సంరక్షణ పచ్చదనం పెంపొందించడం శిక్షణా కార్యక్రమం జరిగింది. పెద్దపంజాణి ఎంపిడిఓ బాలాజీ మాట్లాడుతూ 'స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ఎల్ఎస్‌డిజిలో అత్యంత కీలకమైన అంశం పర్యావరణాన్ని పరిరక్షించడం పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు.

"ఇరిగేషన్ అనుమతితోనే చాపల చెరువులు వేలం

విశాలాంధ్ర-శాంతిపురం : మండలంలోని చెరువులకు ఇరిగేషన్ వారి అనుమతులు లేకుండా చాపలు పెంచుకోవడానికి గాను వేలం వేయరాదని సంబంధిత ఇరిగేషన్ శాఖ తెలిపింది. ఇరిగేషన్ శాఖకు సంబంధించి జిల్లాలోని ఏ చెరువుకైనా వారి అనుమతులు తప్పకుండా తీసుకోవాలని డిఈ ఎస్ నాయక్ తెలియజేశారు. మండల ప్రజా పరిషత్, జిల్లా ఇరిగేషన్ శాఖ అనుమతులతో చాపల చెరువులను వేలం వేసిన అనంతరమే చెరువులలో చాప పిల్లలను వదులుకొని పంటలు చేసుకోవాలని జిల్లా అధికారులు తెలియజేశారు.

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పుత్తూరు : నారాయణ వనం మండలంలో గ్రంథాలయంలో వ్యాసరచన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఆర్.వి ఆర్ఎస్ఎస్ శర్మ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కోదండ నాయుడు ఎంఈఓ,డి మనోహరి కె సులోచన ప్రధానోపాధ్యారాలు ప్రభుత్వ పాఠశాల హైస్కూలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి యం జీవన్, విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు.

గూలూరు చెరువును పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: వడమాలపేట మండలం ఎస్‌బి ఆర్‌పురం గ్రామంలో గూలూరు చెరువు కారణంగా భూములు ముంపుకు గురవుతున్న సమస్యను త్వరలో శాశ్వతంగా పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఆయన తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, ఇరిగేషన్ ఇఇ వెంకట ప్రసాద్‌లతో కలిసి చెరువును పరిశీలించారు. అనంతరం వడమాలపేట, పుత్తూరు రెవెన్యూ సిబ్బందితో చెరువు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయల కాలంలో సుమారు 48 ఎకరాల్లో నిర్మించబడిన గూలూరు చెరువు కింద ప్రస్తుతం 450 ఎకరాల పైచిలుకు ప్రాంతం ఉందని తెలిపారు. చెరువు నీరు వెలువడే మార్గాలు మూసుకుపోవడంతో గత 20 ఏళ్లుగా వర్షపు నీరు వెళ్లే దారి లేక రైతుల భూములు ముంపుకు గురవుతున్నాయని చెప్పారు. కొన్ని భూములు శాశ్వత ముంపులో ఉండటం వల్ల సాగు దెబ్బతిన్నదని, ఇళ్లలోకి నీరు చేరడం, చేపల వేటకు ఇబ్బందులు ఉన్న విషయాలను స్థానిక సర్పంచ్ వివరించారని చెప్పారు. సమస్యలను నగరి శాసన సభ్యులు తన దృష్టికి తీసుకురావడంతో తానే నేరుగా వచ్చి పరిస్థితులను పరిశీలించినట్లు చెప్పారు. చేపల వేట సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, భూముల ముంపు సమస్యకు నీరు తగ్గిన తర్వాత రెండు, మూడు నెలల్లో శాశ్వత పరిష్కారం చూపుతామని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఇరిగేషన్ డి.ఇ. శ్రీనివాసులు, వడమాలపేట, పుత్తూరు ఎఇ.లు పరుశురాం నాయక్, మురళి, ఫిషరీస్ ఏడి రమణ, వడమాలపేట డి.టి.ఓ. రూప్‌చందర్, విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ది బ్రెయిన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర -పూతల పట్టు : ఐరాలమండలం, పాటూరులో నూతనంగా ఏర్పాటు చేసిన యండూరి ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై నిర్మిస్తున్న ది బ్రెయిన్ నూతన కార్యాలయాన్ని మంగళవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పూతలపట్టు నియోజకవర్గం కష్టపడి సినీ పరిశ్రమ వరకు ఎదిగి ప్రస్తుతం ది బ్రెయిన్ సినిమాకు ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్న జయచంద్ర నాయుడు సినీ పరిశ్రమలో అంచలంచెలుగా అభివృద్ధి చెందాలని ఆయనకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు. ది బ్రెయిన్ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్గా కుటుంబతో కలిసి చూడాల్సిన సినిమాని, ఈ సినిమా పెద్ద విజయం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ది బ్రెయిన్ డైరెక్టర్ అశ్విన్ కామరాజు కొప్పాల, నిర్మాత జయచంద్ర నాయుడు, నటీనటులు జెమినీ కాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఇళ్లను కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పలమనేరు : బైరెడ్డిపల్లి మండలం వెంగమ్మవారిపల్లి దళితుల ఇళ్లను కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలమనేరు రెవెన్యూ డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శివాడి గోవిందు కత్తి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. అందులో భాగంగా మంగళవారం పలమనేర్ ఆర్‌డిఓకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు శంకరప్ప, బాధితులు పాల్గొన్నారు.

మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం

విశాలాంధ్ర-గంగవరం : జనవరి 3,4,5 తేదీలలో గుంటూరులో నిర్వహించనున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి. తులసినాథం నాయుడుకి ఆహ్వానం అందింది. ఈ సభలలో పాల్గొని తెలుగు భాషా రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాల్సిందిగా మహాసభల నిర్వహకులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ నుంచి ఆహ్వానం అందినట్లు పి తులసినాథం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులలో ప్రేరణ కలిగించడానికి ప్రతిభ పరీక్షలు

విశాలాంధ్ర-పాకాల : విద్యార్థులలో ప్రేరణ కలిగించడానికి ప్రతిపాదించిన నిర్వహణ అవసరమని మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత తెలిపారు. మంగళవారం మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7, 10 తరగతుల విద్యార్థులకు ఎడ్యుకేషనల్ ఏపిఫనీ ప్రతిభా పరీక్ష -2025 పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ ఏపిఫనీ ప్రతిభా పరీక్ష- 2025 ను రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో హైదరాబాదుకు చెందిన ప్రభుత్వేతర సంస్థ అయిన ఎడ్యుకేషనల్ ఏపిఫనీ కోడ్ తంత్ర సాఫ్ట్వేర్ ద్వారా ఆన్లైన్ మోడ్‌లో నిర్వహిస్తారన్నారు.మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల స్థాయిలో మండల విద్యాశాఖాధికారుల ద్వారా ప్రశంసా పత్రాలతో పాటు మెడల్స్ ఇస్తారన్నారు.జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించిన వారికి నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటసిద్దులు సుల్తాన్,బాబు, ఆదికేశవులు, పాల్గొన్నారు.



పాడిఆవులలో కంటి కురుపులకు సర్జరీ : "డాక్టర్ వెంకట సాయి"

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి :మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రిలో పాడియావులకు సాధారణంగా వచ్చేటటువంటి కంటి కురుపులకు సర్జరీలు చేయడం జరుగుతుందనిన పశువుల డాక్టర్ వెంకట సాయి తెలియజేశారు. పశువులకు వచ్చే కంటి కురుపులను రైతులు అశ్రద్ధ చేసి నాటు వైద్యం చేయించుకొని పసర్లు వాడుతున్నారని, అలా చేసినట్లయితే వ్యాధి ముదిరి సంబంధిత పాడియావులు ప్రమాదానికి గురి అవుతున్నాయని, ఉచితంగా చేసేటటువంటి సర్జరీ లపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలియజేశారు. చలికాలంలో వచ్చేటటువంటి కొన్ని శ్వాసకోశ వ్యాధుల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని సకాలంలో సంబంధిత ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి ఆవులను తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

శ్రీ రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో కార్తీకమాస పూజలు

విశాలాంధ్ర-పుత్తూరు :పుత్తూరు రూరల్ పరిధిలోని ఎగువ కనకంపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో మంగళవారం కార్తీక మాసం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు అభిషేకాలు అలంకరణలు చేశారు. ఆలయంలోని పరివార దేవతలను కూడా అభిషేకాలు అలంకరణలు చేశారు ఆలయ ఆవరణలోని గోశాలలో ఉన్న గోవులకు పూజలు చేశారు ఈ పూజా కార్యక్రమానికి ఎగువ కనకంపాలెం గ్రామంలోని పాఠశాలలోని విద్యార్థులు హాజరై పూజలు చేశారు ఆలయ ఆవరణలో అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ మామిడాకు తోరణాలతో సుందరంగా అలంకరించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - పాకాల : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయ శాఖ అధికారి రవీంద్రబాబు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని విద్యార్థినులకు, వివిధ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, వకృతపు పోటీలు, క్విజ్ పోటీలు, పద్య పోటీలు, చిత్రలేఖనము, దేశభక్తి పోటీలు నిర్వహించారు. అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారని గ్రంథాలయ శాఖ అధికారి రవీంద్రబాబు తెలిపారు.

శిల్పారామంలో అలరించిన వాయిద్య సంగీతం

విశాలాంధ్ర -తిరుపతి కలె క్టరేట్: శ్రీ పద్మావతి అమ్మ వారి కార్తిక బ్రహ్మోత్స వాల సందర్భంగా టిటిడీ హిందూధర్మ ప్రచార పరి షత్ ఆధ్వర్యంలో తిరుపతి శిల్పారామంలో మంగళవారం రెండు రోజుల పాటు నిర్వహించిన వాయిద్య సంగీత కార్య క్రమం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన పి.జయభాస్కర్, బృందం అందించిన వాయిద్య సంగీత విన్యాసాలు భక్తి రసాన్ని మేళవించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి (ఏవో) సుధాకర్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ వెంకటేశ్వర రెడ్డి, ఫీల్డ్ సూపర్వైజర్ సూర్య తేజా, పప్పి తదితరులు పాల్గొన్నారు.

నేడు పిఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధుల విడుదల

విశాలాంధ్ర - గుడిపాల : రైతులకు ఆర్థికంగా అండగా నిలిచే దిశగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మరో కీలక ముందడుగు వేస్తున్నాయి. చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చేతుల మీదుగా పిఎం కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడతకు చెందిన రూ. 2,000 నేడు అర్హతగల రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. రైతులకు ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగించే నిర్ణయంగా భావిస్తున్నారు. నిధుల విడుదలతో పంట పనులకు అవసరమైన వ్యయ భారాన్ని తగ్గించుకోవచ్చు అని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దరఖాస్తులు అహ్వానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని బాలసదనంలో ఔట్సోర్సింగ్, పార్ట్‌టైం ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పోస్టుల కోసం దరఖాసు లు ఆహ్వానిస్తున్నట్లు సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రెండు కుక్‌పోస్టులు, ఒక హెల్పర్, ఒక హౌస్‌కీపర్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కం మ్యూజిక్ టీచర్, పీటీ కం యోగా టీచర్ పోస్టుల భర్తీకి అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మరన్ని వివరాలకు 9000106774, 6281479303 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

"ఇరిగేషన్ కు ప్రజా పరిషత్ కు పొత్తు కుదరడం లేదా"

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో గత కొన్ని రోజులుగా చెరువులు వేలం వేయుచున్నారు. ఈ వేలంలో వచ్చేటువంటి డబ్బును పంచాయితీల అభివృద్ధి కార్యక్రమాలకు వాడుకునే విధంగా ఎంపిడీవో చంద్రశేఖర్ రెడ్డి తెలియజేయడం జరిగినది. 100 ఎకరాల కన్నా ఎక్కువ ఉన్న చెరువులు మాత్రం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి 50% వెళ్లగా మిగిలిన 50% పంచాయతీలకి వాడుకునే వెసులుబాటు ఉందని ఆయన తెలియజేసి ఉన్నారు. ఇందులో భాగంగా నెల్లిపట్ల, ధర్మపురి, గంగి నాయనపల్లి చెరువులు వేసి ఉన్నారు. అయితే మండల ప్రజా పరిషత్ మరియు జిల్లా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ల వారికి సయోధ్య కుదరక ఇరిగేషన్ వారి అనుమతులు లేకుండానే మండలంలో చెరువుల వేలం జరుగుతున్నదని, ఇష్టా రాజ్యాంగ ఎవరికి వారు చెరువులను తమ సొంతం చేసుకొని చాపలను పెంచుకోవడానికి సన్నద్ధం అవుతున్నారని, సంబంధిత డీఈ ఎస్ నాయక్ తెలియజేయడం జరిగినది. రాత పూర్వకంగా మండల ప్రజా పరిషత్తుకు వివరణ కోరుతూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతు న్నట్లు తెలిసింది. ఒకవైపు బైరెడ్డిపల్లి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి మండలంలోని చెరువులన్నీటిని పంచాయితీలే వాడుకోవచ్చనే విషయాన్ని తెలుపుతుండగా, చెరువులకు ఏ సమస్య వచ్చినా ఇరిగేషన్ వారిదే బాధ్యత కాబట్టి చెరువులలో వచ్చే ఆదాయంలో తమకు వాటా తప్పకుండా రావాలని వారు తెలియజేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు అస్పష్టతకు గురై ఒకరిపై ఒకరు ఆరోపించు కోవడం కన్నా ఒకే విధి విధానంపై నడవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది , ఒక్కొక్కరు ఒక్కో విధంగా చర్యలు తీసుకోవడం సమంజసం కాదని, ఇప్పటికైనా ఒక పద్ధతి ద్వారా ఏ చెరువులను ఎలా వేలం వేయాలి,ఎంత రుసుము ఎవరికి చెందుతుంది, ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకోవాలి, ఏ విధంగా ధనాన్ని దుర్వినియోగం కాకుండా వాడుకోవాలి అనే విషయాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు తెలియజేస్తున్నారు.

ముక్కంటి ఆలయంలో పారిశుధ్య కార్మికుని నిజాయితీ

రూ.1.60లక్షలు విలువ చేసే రెండు ఉంగరాలు యజమానికి అప్పగింత



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్న గుణయ్య తన నిజాయితీ నిరూపించుకున్నాడు. తనకు దొరికిన సుమారు రూ.1.60లక్షలు విలువ చేసే రెండు బంగారు ఉంగరాలను ఆలయ అధికారుల ద్వారా యజమానికి అప్పగించాడు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరుకు చెందిన శ్రీనివాసులు అనే భక్తుడు సోమవారం ముక్కంటి దర్శనానికి కుటుంబ సమేతంగా వచ్చారు. ఆలయానికి చెందిన జ్ఞాన ప్రసూనాంబ అతిథి గృహంలోని 33వ నంబరు గదిలో వారు బస చేశారు. పూజా కార్యక్రమాలు పూర్తయిన తరువాత వారుర గది ఖాళీ చేసి వెళ్లారు. తదుపరి హౌస్ కీపింగ్ సిబ్బంది అయిన గుణయ్య ఆ గదిని శుభ్రం చేయడానికి వెళ్లాడు. అక్కడ బెడ్ క్రింద సుమారు 15 గ్రాముల రెండు బంగారు ఉంగరాలు గమనించి... సదరు విషయాన్ని ఆలయ అధికారులకు తెలిపాడు. అధికారులు సదరు గదిలో బస చేసిన శ్రీనివాసులుకు ఫోన్ ద్వారా సంప్రదించి మాట్లాడగా అతని కుమారుడికి అనారోగ్యంగా ఉన్నందున హడావిడిలో బెడ్ కింద పెట్టిన బంగారు ఉంగరాలు మరచిపోయామన్నారు. ఆయన తమ్ముడిని పంపుతున్నానని... ఆయనకు ఉంగరాలు ఇవ్వాలని ఆలయ అధికారులను కోరాడు. ఆయన కోరిన విధంగా స్థానిక అవుట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, ప్రోటోకాల్ ఏఈవో మోహన్, ఏపీఆర్వో రవి సమక్షంలో రెండు బంగారు ఉంగరాలను ఆయనకు అప్పగించారు. నిజాయితీగా వ్యవహరించిన గుణయ్యను పలువురు అభినందించారు.

ఘనంగా గంధోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని ఈదులగుంటలోని మగ్దూం బాబా ఆలీషా దర్గాలో మంగళవారం కులమతాలకు అతీతంగా ఘనంగా గంధోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ పూజల్లో టీడీపీనాయకులు పాల్గొన్నారు. దర్గాలో ప్రత్యేక పూజలుచేయించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానికముస్లింలు దర్గాలోని సమస్యలను టీడీపీ నాయకులకు వివరించగా ఎమ్మెల్యే బొజ్జల న దీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీరాలీ, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షఫీ, నాయకులు దొరబాబు, జహీర్ అహ్మద్, మీర్జావలి, మధుసూదన్రావు, నయీమ్, నాగూరు బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు వైకల్యం అడ్డు కాదు :కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి వైకల్యం అడ్డు కాదని పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం చిత్తూరులోని బీసీ భవన్ లో వికలాంగులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో విభిన్న ప్రతిభావంతులు ఎవరికి తక్కువ కాదని వీరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి వ్యక్తిలో ఒక ప్రత్యేకత నైపుణ్యం ఉంటుందని విభిన్న ప్రతిభావంతుల్లో ఎంతోమంది నైపుణ్యం గల వారు ఉన్నారని వీరిని ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో లక్ష్యాలను సాధించాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ వంటి పరికరాలను అందజేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో వికలాంగులకు వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నుంచి ఈనెల 26వ తేదీ వరకు 8 కేంద్రాల్లో అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా దీన్ దయాల్ శ్రావణ్ ఫౌండేషన్ ద్వారా పిల్లలకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో డిడిఏఫ్ఎస్ చైర్మన్ రామాంజులు, జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్, బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధారాణి, సోషల్ వెల్ఫేర్ డిడి విక్రమ్ కుమార్ రెడ్డి, చెన్నకేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటం తోనే మోదీ కి బుద్ధిచేపుదాం:సిపిఐ

విశాలాంధ్ర-పుత్తూరు : నవంబర్ 18 దళిత బహుజన గిరిజనులు లందరూ మోదీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాటం చేయాలని అప్పుడే కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని సిపిఐ పుత్తూరు మండల కార్యదర్శి డి మహేష్ పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సామాజిక న్యాయం ఆత్మగౌరవం జన గణనలో కుల గణన చేపట్టాలని. కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి డి మహేష్ మాట్లాడుతూ సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు జనగణలో కులగనన చేపట్టాలని సామాజిక న్యాయం ఆత్మగౌరవం తదితర అంశాలపై ఈ దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రబాబు, గోపి ,సర్వనా, సెలవరాజ్ ఆచారి, దిలీప్, చంద్ర ఆచారి ,అబుబు రమణ, కృష్ణారెడ్డి ,శ్రీనివాసులు రమేష్, తదితరులు నాయకత్వం వహించారు.

పొదుపు సంఘాలతో అభివృద్ధి :ఎంపిడివో

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: పొదుపు సంఘాలు అభివృద్ధి చెందాలంటే మన డబ్బు తోనే అది సాధ్యమని ఎంపీడీవో వెంకటరత్నమ్మ తెలిపారు. మండలంలోని వెలుగు సమైక్య కార్యాలయంలో మంగళవారం మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం పై మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో వెంకటరత్నమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక లావాదేవీలు మొబైల్ బుక్ కీపింగ్ ద్వారా ఆన్ లైన్ చేయడమే కాకుండా వీటిని మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా ప్రతి సభ్యురాలికి తన సమాచారం, తన గ్రూప్ సమాచారంతో పాటు తను చెల్లించిన పొదుపు మరియు అప్పులు వివరాలు తమ మొబైల్ ఫోన్ ద్వారా లో విని తప్పులు ఉన్నాయా లేదా తెలుసుకొని తప్పుగా ఉంటే ఫోన్ లోనే వాయిస్ మెసేజ్ ద్వారా పిర్యాదు చేసే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పొదుపు సంఘాలు పటిష్టమౌతాయని తెలియ జేశారు. అనంతరం వెలుగు ఏపియం మునెయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ లు వెంకట రత్నం, వీరజిన్న మండల సమాఖ్య లీడర్లు భారతి, లావణ్య, అకౌంటెంట్లు హిమగిరిజ, శిరీష, సంఘ మిత్రులు మరియు నారీ లు పాల్గొనడం జరిగింది.

తాసిల్దార్ ను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-పలమనేరు : వీకోట మండలం మిట్టూరు గ్రామానికి చెందిన నందిని ఆత్మహత్యాయత్నానికి కారణమైన వీకోట తహసిల్దార్ , వీఆర్వో ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి.వి. మునిరత్నం డిమాండ్ చేశారు. అందులో భాగంగా మంగళవారం పలమనేరు పట్టణంలోని స్థానిక కార్యాల యం నందు తరిగొండ. మణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన నాయకులు సోమ శేఖర్, మహిళా నాయకురాలు వాణి, సరస్వతి గుర్రం సుబ్రహ్మణ్యం , అనసూయ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్లో సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు సమస్యలు విన్నవించుకుంటున్నారని గుర్తు చేశారు. మండల స్థాయిలో ప్రజా సమస్యలు కోసం కార్యాలయాలు చుట్టూ తిరిగినా అధికారులు స్పందించకపోవడంతో పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక నుండి మండల అధికారులకు చరవాణి ద్వారా కలెక్టర్ స్వయాన మాట్లాడి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం చూసి కలెక్టర్కు ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ అభినందనలు తెలిపారు. వి. కోట మండలంలో ప్రజలు రెవిన్యూ సమస్యల గురించి ఈ కోట తహసిల్దార్ కార్యాలయానికి వెళితే బాధితులకు సరైన సమాధానం చెప్పకుండా దబాయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తప్పు పట్టారు. నందిని సమస్యను పరిష్కరించకుండా ఆమె ఆత్మహత్యాయత్నానికి కారణమైన వి.కోట విఆర్ఓ, తహసిల్దార్ ను సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ శెట్టి, మంజునాథ్, ఆనంద్, అమానుల్లా, వినోద్ కుమార్, శివ,శ్రీ రాములు, సూర శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి సేవలు అమోఘం

విశాలాంధ్ర - రేణిగుంట: రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే బదిలీ పై కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లిన డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డికి, అలాగే బదిలీపై వెళ్లిన ఏ.ఎన్.ఎం. లకు, స్టాఫ్ నర్స్ గా పనిచేసే బదిలీపై వెళ్లిన వారికి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆరోగ్యశాఖ సిబ్బంది మాట్లాడుతూ ఎప్పుడు ఆరోగ్య సిబ్బందితో చిరునవ్వుతో పలకరిస్తూ ఒక కుటుంబ సభ్యులుగా భావించి గ్రామీణ ప్రాంతాల్లో ఇబ్బందులు కలగకుండా డ్యూటీ పరంగా అవగాహన కల్పిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలియజేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం బదిలీపై వెళ్లిన డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి, ఏ.ఎన్.ఎం.లు, స్టాఫ్ నర్స్, ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, డాక్టర్ శ్రీ లక్ష్మి, డి.పి.ఎమ్.ఓ. ముని సుబ్రహ్మణ్యం రెడ్డి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, అన్నపూర్ణ, ఎం. పి. హెచ్. ఈ. ఓ. నాగరాజు, హెల్త్ సూపర్వైజర్లు కామరాజు, శివశంకర్, పుష్పవతి,, అనురాధ, ఎం. ఎల్ .హెచ్. పి లు. ఏ.ఎన్.ఎం.లు,ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో రష్యా భక్తులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం సుమారు 40మంది రష్యా దేశస్తులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి...స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముక్కంటి ఆలయంలో శిల్పకళా సౌందర్యం చూసి వారు అచ్చెరువొందారు. ఆలయ విశిష్టతను తమ భాషలో తెలియజేస్తూ భక్తి భావాలను వివరించారు.

పెద్దశేష వాహనంపై పరమపద నాధుడు అలంకారంలో

సిరులతల్లి అలివేలు మంగమ్మ అభయం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన మంగళవారం ఉదయం ఏడు తలలు గల పెద్దశేషవాహనంపై పరమపద వైకుంఠనాథుని అలంకారంలో అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జెఈవో వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబుస్వామి, పలువురు అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దళిత గిరిజన మైనారిటీ బీసీలపై దాడులను ఆపాలి

జిల్లా కార్యవర్గ సభ్యుడు కే రాధాకృష్ణ

విశాలాంధ్ర - చంద్రగిరి : చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి పట్టణం టవర్ క్లాక్ వద్ద ఉదయం 11:30 నిమిషములకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే రాధాకృష్ణ మండల కార్యదర్శి ఎన్ శ్రీరాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి కే రాధాకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గిరిజన దళిత బిసి మైనారిటీల పైన అనేక రకాలుగా దాడులు కొనసాగుతూ ఉన్నాయి.ఈ దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోకపోగా భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం అన గారిన వర్గాలు పైన జరుగుతున్న అన్యాయాన్ని ఎప్పటికీ ఎప్పుడు ఖండిస్తూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తూనామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల సమితి సభ్యులు కేవైరాజా పార్వతి గీత రవిచంద్ర రవి ముని రాజా పింటూ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు రజానగరం విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-పిచ్చాటూరు : జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలో ప్రతిభ కనబరిచిన పిచ్చాటూరు మండలం,రజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. చిత్తూరు పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అండర్-14 విభాగంలో బాల, బాలికల విభాగాల పోటీలో విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని ప్రధానో పాధ్యాయులు ఆర్. వంశీ రాజా తెలిపారు. అండర్ -14 బాలుర విభాగంలో 9వ తరగతి విద్యార్థి ఆర్ రాకేష్ వర్మ, బాలికల విభాగంలో 8వ తరగతి విద్యార్థి వి.చిత్ర రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరికి కడప జిల్లా పులివెందులలో ఈ నెల 22 వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల పిడి ఎన్.హేమాద్రి తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వి. కామాక్షయ్య మరియు ఉపాధ్యాయ బృందం వెంకటేష్, పవన్ కుమార్, మణి, దామోదరం, కుమార్, భానుమతి, గ్రామస్తులు అభినందించారు.

మోడీ పాలనలో దళిత గిరిజన మైనార్టీలకు రక్షణ లేదు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: దేశంలో అందరికీ సామాజిక న్యాయం సమానత్వ సాధన, ఆత్మగౌరవం అందించాలని జన గణనలో కుల గణన చేపట్టాలి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం వెంకటగిరి మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు నిరసన ఆందోళన జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటగిరి నియోజకవర్గ బాధ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ మోదీ అధికారం లోకి వచ్చిన తదుపరి 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మహిళా,మైనార్టీ, బడుగు బలహీన వర్గాల పై దాడులు మితిమీరి పోతున్నాయని దేశం లో మతోన్మాద పాలన కొనసాగుతుందని తీవ్రంగా విమర్శించారు . అణిచివేత అంటరానితనం కుల మత వివక్షత హింస పెట్రేగి పోతున్నాయని పేర్కొన్నారు . ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార కనుసన్నల్లో భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారని విమర్శించారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయని ప్రశ్నించే వారిపైన మతోన్మాదులు దాడులకు హత్యలకు తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. నియోజక వర్గ కార్యదర్శి పి బాలకృష్ణ, నియోజకవర్గ జిల్లా సహాయకులు కత్తి రవి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గిరిజనుల పొట్ట కొట్టేలా అడవి బిడ్డల హక్కులను హరించేలా అడవులను సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు పాలకులు కుట్రలు కుయుక్తులు పన్నుతున్నాయన్నారు. తెలంగాణలో చేపట్టిన విధంగా రాష్ట్రంలోనూ జన గణనలో కుల గణన చేపట్టి కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్ల కేటాయించాలని వారు డిమాండ్ చేశారు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలు చేయాలని అన్నారు. ఈ సమా వేశంలో వెంకటగిరి పట్టణ కార్యదర్శి దక్కిలి శివ, ఏఐటీయూసీ మండల కన్వీనర్ జాన్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కచపల్లి అంకయ్య ప్రసాద్, పెంచలమ్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత

మొదటి మూడు రోజులకు ఆన్ లైన్ లో ఈ-డిప్ ద్వారా టోకెన్లు జారీ

-చివరి ఏడు రోజులు వైకుంఠం-2 ద్వారా వైకుంఠ ద్వారా దర్శనాలు -టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకే ప్రాధాన్యతనిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. వైకుంఠ ద్వార దర్శన విధి విధానలపై మంగళవారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టీటీడీ చైర్మన్ అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది.(సమావేశంలో కీలక ముఖ్యాంశాలు)డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం.ఈ పది రోజులకు గాను 182 గంటల దర్శన సమయంలో దాదాపు 164 గంటల దర్శనం సామాన్య భక్తులకు కేటాయింపు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడంలో భాగంగా మొదటి మూడు రోజులు శ్రీవాణి దర్శనాలను, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దు.జనవరి 2వ తేది నుండి 8వ తేది వరకు ఆన్ లైన్ ద్వారా రోజువారీ 15వేల (రూ.300)ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు, 1000 శ్రీవాణి టికెట్ల రెగ్యులర్ పద్ధతిలో కేటాయింపు.ఈ పది రోజుల పాటు శ్రీవారి ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు. ప్రివిలేజ్ దర్శనాలు రద్దు.స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.మొదటి మూడు రోజులకు అన్ని టోకెన్లు కేవలం ఆన్ లైన్ ఈ-డిప్ ద్వారానే కేటాయింపు. రిజిస్ట్రే షన్లలో పారదర్శకత పాటించేందుకు మొదటి మూడు రోజులకుగాను భక్తులు టీటీడీ వెబ్ సైట్, మొబైల్ యాప్, వాట్సాప్ ద్వారా ఈ-డిప్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిజిస్ట్రేషన్ కు అవకాశం. నవంబర్ 27 నుండి 1వ తేది వరకు భక్తులు టోకెన్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.డిసెంబర్ 2వ తేదిన డిప్ లో ఎంపికైన వారికి దర్శన సమాచారాన్ని పంపడం జరుగుతుంది.జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకు 5వేల టోకెన్లు చొప్పున స్థానికులు ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ పద్ధతిలో బుక్ చేసుకునేందుకు అవకాశం.సమావేశంలోని ఇతర ముఖ్యాంశాలు భక్తుల మనోభావాలను దృష్టిలో వుంచుకుని పరకామణి కేసును నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదించేందుకు బోర్డు నిర్ణయం. ఈ కేసులో ఎంతటి వారున్నా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని తీర్మానం.ఈనెల 27వ తేదిన అమరావతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో రెండో ప్రాకారం నిర్మాణానికి భూమిపూజలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారు.

నేడు రైతుల ఖాతాల్లో నిధుల జమ

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

విశాలాంధ్ర- చిత్తూరు: అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు బుధవారం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణతెలిపారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సంయుక్త వాటా కింద ఏటా రైతుల ఖాతాల్లో రూ.20 వేలు జమవుతాయని, ఇప్పటికే తొలి విడతగా ఒక్కో రైతు ఖాతాలో రూ.7వేలు జమకాగా, ఈ ఏడాది రెండవ విడతగా బుధవారం మరో రూ.7 వేలు జమకానుంది. అందులో భాగంగా అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం నుంచి రెండో విడతగా ఒక్కో రైతుకు రూ.5 వేల చొప్పున జిల్లాలోని 2,05,753 మంది రైతుల ఖాతాల్లో రూ.102.88 కోట్లు జమకానుండగా పీఎం కిసాన్ కింద 2వ విడతగా ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున 1,67,900 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.33.58 కోట్లు జమకానుందని, కాగా మొత్తంగా 3,73,653 మంది రైతుల ఖాతాల్లో రూ.136.46 కోట్లు జమ కానున్నట్లు ఆయన తెలిపారు.

మామిడి రైతుల బిల్లుల చెల్లింపుపై చర్చలు అసంపూర్ణం

విశాలాంధ్ర-చిత్తూరు: మామిడి రైతు సంఘం. ఉమ్మడి చిత్తూరు జిల్లా నిన్న చిత్తూరు జిల్లా కేంద్రంలో. జిల్లా అధికార యంత్రాంగం. ప్రభుత్వ పెద్దలు. గుజ్జు పరిశ్రమలు. తోతాపురి మామిడి రైతులకు 8 రూపాయల బిల్లుల బకాయిలు చెల్లింపు పై జరిపిన చర్చలు అసంపూర్తిగా ఉన్నాయని. మామిడి రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.మునీశ్వర్ రెడ్డి. బంగారు మురళిలు.ఓ ప్రకటనలో తెలిపారు. చర్చలు పూర్తి చేసి నిర్దిష్టమైన ప్రకటన చేసి ఉంటే బాగుండేదని తెలిపారు.ర్యాంపుల మాటేది :- రాంపులకు తోతాపురి మామిడి తోలిన రైతులకు ఒకటిన్నర రూపాయి.రెండు రూపా యలు.రెండున్నర రూపాయి. రేటుతో అత్యధిక భాగం ర్యాంపులు రైతులకు చెల్లించాయని. రైతులను దగా చేసిన రాంపులపై చర్చ లేదని తెలిపారు. బకాయిల చెల్లింపులో గుజ్జు పరిశ్రమలు.. రాం పులు.. తోతాపురి మామిడి కేజీ 8 రూపాయల చెల్లింపు పై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ఇప్పటివరకు 8 రూపాయల కంటే తక్కువ రేటుతో బిల్లులు ఇచ్చిన. ర్యాంపులు. గుజ్జు పరిశ్రమల వారు. మిగిలిన బకాయి మొత్తాలను కూడా రైతులకు అందేలాగ చర్యలు తీసుకోవాలని కోరారు.